ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
31-01-2025
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 139 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## మహాత్మాగాంధీ వర్ధంతి రాజ్‌ఘాట్ వద్ద

■ ప్రముఖుల నివాళులు



✍ **జయభేరి, న్యూఢిల్లీ :**

మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, పలువురు కేంద్రమంత్రులు రాజ్‌ఘాట్ వద్ద మహాత్మాగాంధీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ మన దేశాభివృద్ధికి బాపూజీ ఆదర్శమే ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.

# బడ్జెట్ కసరత్తు షురూ..



2లో



ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రస్టింగ్ న్యూస్ ఇదే. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు. ఏడాది మీ వేతన సంపాదన 10లక్షల వరకు ఉంటే మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి రాకపోవచ్చు. అదే సందర్భంలో వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన కూడా చేస్తున్నారు. ఈ రెండు నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటిస్తే, సర్కారీ ఖజానాపై 50వేల కోట్ల నుంచి నుంచి లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని లెక్కలు కూడా తీశారు. మొత్తానికి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతారకైతే ఏడాదికి ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు ట్యాక్స్ పరిధిలోకి రారు. ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషిస్తున్నారు.దేశంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.




## అందుబాటులోకి వాట్సప్ సివిల్ సర్వీసులు

✍ **జయభేరి, విజయవాడ, జనవరి 30 :**

దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా పౌర సేవలను అందుబాటులోకి తెచ్చింది ప్రభుత్వం. ఈ సేవలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. 9552300009 నెంబర్‌కి మెసేజ్ చేస్తే చాలు.. 161 రకాల ప్రజలు సేవలు పొందొచ్చు. టీటీడీ సహా దేవాలయ టికెట్లు, APSRTC, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, గ్రీవెన్సెస్, మున్సిపల్ సహా అనేక రకాల సేవలను వాట్సాప్ ద్వారానే పొందవచ్చు.పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలను కలిసిన లోకేష్.. ప్రభుత్వ సర్టిఫికెట్లు, సేవలు పొందడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. అప్పుడు ఇచ్చిన హామీ మేరకు వాట్సాప్ సేవలు ప్రారంభించినట్టు స్పష్టం చేశారు మంత్రి లోకేష్. రెండో విడతలో మరో 360సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఫేక్ సర్టిఫికెట్ల బెడద లేకుండా ప్రతి సర్టిఫికెట్‌కి క్యూ ఆర్ కోడ్ ఇస్తారు. ఆ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో వివరాలు వస్తాయన్నారు మంత్రి లోకేష్. ఒక్క బటన్ ద్వారా అనేక సర్వీసులు డోర్ డెలివరీ అవుతున్నాయి. ప్రభుత్వ

...మిగతాది 2 లో



## తెలంగాణ పర్యటనకు రాహుల్

✍ **జయభేరి, హైదరాబాద్, జనవరి 30 :**

ఫిబ్రవరి రెండవ వారంలో జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూర్యపేట జిల్లాలో పర్యటించనున్నట్లు, ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ తెలిపారు. గాంధీ భవన్ వద్ద మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్.. పలు కీలక విషయాలను వెల్లడించారు.మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రధానంగా జిహెచ్ఎంసిలో అత్యధిక సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని మరోసారి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్నా సమానత్వం కోసం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నామని, కుల గణనను ప్రతిపక్షాలు ఎన్ని విధాలుగా అడ్డుకోవాలని చూసిన పూర్తి చేశామన్నారు.ఫిబ్రవరి 5న కులగనన రిపోర్టు క్యాబినెట్ సబ్ కమిటీ కి అందుతుందని, రిజర్వేషన్ల పెంపుపై క్యాబినెట్ లో చర్చిస్తామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దూర దృష్టితో విదేశీ కంపెనీల నుండి పెట్టుబడును సాధించిందని, టిఆర్ఎస్ హయాంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిన వైనాన్ని రియల్టర్లు గమనించాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తుందని, బీఆర్ఎస్ మాదిరిగా హామీలు అమలు చేయకుండా తాము వదిలి వేయలేదన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి సంబంధించి ఇప్పటికే ముగ్గురు అభ్యర్థుల పేర్లతో అధిష్టానానికి నివేదిక ఇచ్చినట్లు, రెండు మూడు రోజుల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు.



## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

✍ **జయభేరి, రాయచోటి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి సంబేపల్లి మండలంలో సీఎం పర్యటన ఏర్పాట్లను, పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 1వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబేపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి సంబేపల్లికి వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి, ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. హెలిప్యాడ్, బారికేడ్లు, అగ్నిమాపక వాహనం ఏర్పాటు, భద్రతా సౌకర్యం, పార్కింగ్, ప్రోటోకాల్, సేఫ్ రూమ్ సౌకర్యం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం కల్పన తదితర అన్ని రకాల ఏర్పాట్లు సక్రమంగా చేయాలని మంత్రి, ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి

...మిగతాది 2 లో




## అమల్లోకి కోడ్.. కొత్త స్కీమ్స్ బ్రేక్..!

✍ **జయభేరి, హైదరాబాద్:**

రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో కొత్త స్కీమ్స్ బ్రేక్ పడింది. 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసీ బుధవారం షెడ్యూల్ రిలీజ్ చేయగా.. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ, మెదక్ నిజామాబాద్‌ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ, మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్‌కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. దీంతో 7 ఉమ్మడి

...మిగతాది 2 లో



## మొనాలిసాకు ఆఫర్ వచ్చేసింది

✍ **జయభేరి, భోపాల్, జనవరి 30 :**

ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతోన్న మహా కుంభమేళాలో మోనాలిసా అనే అమ్మాయి తన కుటుంబంతో కలిసి పూసల దండలు, రుద్రాక్షలు అమ్ముకునేందుకు వచ్చింది. అయితే కొందరు యూట్యూబర్లు ఆమె ఫొటోలు, వీడియోలు తీసి నెట్టింట వైరల్ చేసేశారు. ఇంకే ముంది కొన్ని గంటల్లోనే మోనాలిసా సోషల్ మీడియా సెన్సేషన్ గా మారిపోయింది. ఎక్కడ చూసినా ఆమె ఫొటోలు, వార్తలే కనిపించాయి. ఇదే క్రమంలో మోనాలిసాకు తన తర్వాతి సినిమాలో ఛాన్స్ ఇస్తానని

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## అమల్లోకి కోడ్.. కొత్త స్కీమ్స్ బ్రేక్..!

జిల్లాల్లో దాదాపు 40 రోజులు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండనున్నది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో తప్ప మిగతా అన్ని ఉమ్మడి జిల్లాలో కోడ్ వర్తిస్తుంది. ఈ నేపథ్యంలో మార్చి 8 వరకు ఇప్పటికే ప్రకటించిన స్కీమ్స్ మాత్రమే అమలు చేయొచ్చు. రాష్ట్రప్రభుత్వం ఇటీవలే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు స్కీములను ప్రారంభించింది. లబ్ధిదారులకు నగదు బదిలీతోపాటు ఫుడ్ సెక్యూరిటీ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ పత్రాలు అందచేసింది. ఇవి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగనున్నాయి.

ఎమ్మెల్సీ కోడ్ అమల్లోకి రావడంతో జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు తగ్గనున్నాయి. నిత్యం జిల్లాల్లో మంత్రులు, జిల్లా ఇన్ చార్జి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. కోడ్ అమల్లోకి రావడంతో ఈ ఏడు ఉమ్మడి జిల్లాల్లో శంకుస్థాపనలు బంద్ కానున్నాయి. బుధవారం పలువురు మంత్రులు జిల్లాల పర్యటనలకు వెళ్లాల్సి ఉండగా.. కోడ్ అమల్లోకి రావడంతో వాటిని రద్దు చేసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చే నెల 27న జరగనుండగా మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియ మార్చి 8న ముగియనున్నది. మరుసటి రోజు ఎన్నికల కోడ్ ముగుస్తుంది. మార్చి 29న 3 ఎమ్మెల్యే కోటా, ఆగస్ట్ 6న హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ టర్మ్ సైతం ముగియనున్నది. వీటికి కూడా త్వరలో ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఈ లోపే లోకల్ బాడీ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. వచ్చే నెలలో ఒక దశ లేదా రెండు దశల్లో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండగా.. మార్చిలో ఈ పక్రియ ముగియనుందని సమాచారం. ఇక లోకల్ బాడీ పూర్తయ్యాక మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలను నిర్వహించే అవకాశ ముందని తెలుస్తున్నది. ఈ ఏడాది చివరలో జీహెచ్ఎంసీ ఎలక్షన్స్ జరగనున్నట్టు సమాచారం. 2020 డిసెంబర్ లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగ్గా తర్వాత ఏడాది ఫిబ్రవరిలో కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. వీటితోపాటు గ్రేటర్ వరంగల్, ఖమ్మంతో పాటు పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల టర్మ్ కూడా ముగియనున్నది.

రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రచారానికి బీజేపీ రెడీ అయింది. ఫిబ్రవరి 2 నుంచి మూడు సెగ్మెంట్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలూ ప్రచారంలో పాల్గొనేలా షెడ్యూల్ రెడీ చేస్తున్నారు. నిజామాబాద్‌కరీంనగర్‌ఆదిలాబాద్‌మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా మల్క కొమరయ్య, అదే సెగ్మెంట్లో గ్రాడ్యుయేట్ స్థానం నుంచి అంజిరెడ్డి, వరంగల్‌ఖమ్మం నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి పేర్లను బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. వారంతా ప్రస్తుతం ప్రచారాన్ని ప్రారంభించారు. పోలింగ్ నెల రోజులు కూడా లేకపోవడంతో ఇతర బీజేపీ నేతలు ప్రచారాన్ని వెంటనే ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. ఈ క్రమంలో అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల ఆఫీసులను ప్రారంభించేందుకు బీజేపీ రెడీ అయింది. వచ్చేనెల 2న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం సాధించేందుకు గాను ఇప్పటికే బీజేపీ జిల్లా, అసెంబ్లీ, మండలాల వారీగా ఇన్ చార్జులనూ నియమించింది.

## వాట్సప్ సివిల్ సర్వీసులు

సేవలు ఎందుకు రాకూడదనే ఆలోచనతోనే వాట్సాప్ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు మంత్రి లోకేష్. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారానే సందేశం పంపించనుంది. ప్రకృతి విపత్తులు, భారీ వర్షాల సమయంలో వాట్సాప్ మేసేజ్‌ల ద్వారానే అలర్ట్ చేయనుంది. మీ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా ఈ వాట్సాప్ ద్వారా తెలియజేయనుంది. అలాగే ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే వాట్సాప్ సేవలను ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వాడుకోవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన నెంబర్‌కు మెసేజ్ చేస్తే... వెంటనే ఓ లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది...? ఎవరివద్ద ఉందనే విషయాన్ని ఈజీగా తెలుసుకోవచ్చు. -అలానే.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అప్‌డేట్‌ను ఈజీగా తెలుసుకోవచ్చు. అర్హులెవరు...? పథకాల లబ్ధి ఎవరికి...? ఎప్పుడు పథకాలు అమల్లోకి వస్తాయన్న విషయాలను వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. అలాగే విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులూ పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు. మొత్తం 161 రకాల సేవలను ఈ వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ముందుంది అసలు సినిమా అంటోంది ఏపీ ప్రభుత్వం. భవిష్యత్‌లో వాట్సాప్ గవర్నెన్స్‌ను మరింత అభివృద్ధి చేస్తామంటున్నారు. అధికారిక వాట్సప్ నంబర్ 9552300009 ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. దేవాదాయ బుకింగ్ సేవలు, ఫిర్యాదు సంబంధిత సేవలు, ఏపీఎస్ ఆర్టీసీ సేవలు, సీఎంఆర్ఎఫ్ సేవలు, సీడీఎంఏ సేవలు, ఎనర్జీ సేవలు, వ్యవసాయ, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యుత్తు, పర్యాటక తదితర సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆ వాట్సాప్ నెంబర్‌కు మెస్సేజ్ చేస్తే లింక్ వస్తుంది. దాని ద్వారా మీరు ఫిర్యాదులు కూడా ఇవ్వొచ్చు. మీ పేరు, అడ్రస్, ఫోన్ నెంబర్ ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే మీకు రిఫరెన్స్ నెంబర్ వస్తుంది. దాని ద్వారా మీ ఫిర్యాదు గురించి లేటెస్ట్ అప్డేట్ సైతం తెలుసుకునే వీలుంటుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పథకాల ద్వారా కలిగే లబ్ధి లాంటి అంశాలు సైతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటివరకూ సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సి వచ్చేది. ఇక నుంచి మీరు దీని ద్వారా క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్‌కం సర్టిఫికెట్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ప్రభుత్వం అందించే మరిన్ని ధ్రువపత్రాలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చు. రెవెన్యూశాఖ రికార్డులు, ట్రేడ్ లైసెన్సులు పొందవచ్చు. ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు లాంటివి చెల్లించే అవకాశం కల్పించారు. మీకు అందుతున్న సేవలపై ఫీడ్ బ్యాక్ సైతం ఇచ్చే వీలుంటుంది.

**యువగళం పాదయాత్రలో ఐడియా వచ్చిందన్న నారా లోకేష్**


మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం అనే విధానంతో పౌరులకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందుతాయని మంత్రి నారా లోకేష్ అన్నారు. దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందన్నారు. ఏదైనా సేవలు కావాలంటే పౌరులు ప్రభుత్వ ఆఫీసులకు ఎందుకు రావాలి, వారి పని తేలిక చేయాలని కూటమి ప్రభుత్వం భావించినట్లు చెప్పారు. యువగళం పాదయాత్రలో ప్రజలు సమస్యలు చూశాక తనకు ఈ ఐడియా వచ్చిందన్నారు. ఒక్క క్లిక్‌తో ఫుడ్ వస్తుంది, డ్రెస్సులు, ఐటమ్స్ వస్తున్నాయి. మరి ప్రభుత్వ సేవలు మాత్రం ఒక్క క్లిక్‌తో ఎందుకు సాధ్యం కాదని ఛాలెంజింగ్‌గా తీసుకుని వాట్సాప్ గవర్నెన్స్ ను అమలులోకి తెచ్చామన్నారు. సర్టిఫికెట్స్ రాకుండా గత ప్రభుత్వంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు చూసి మార్పునకు శ్రీకారం చుట్టామని నారా లోకేష్ పేర్కొన్నారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

తప్పులు దొర్లకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే జనరేటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. అదే విధంగా ముఖ్యమంత్రి కాన్వాయ్, సేఫ్ రూమ్, చికిత్సాపరమైన మందులు ఏర్పాటు చేయడంతోపాటు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటనను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దామన్నారు. పెన్షన్ల పంపిణీలో ప్రజలకు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా పెన్షన్లు అందుకునే లబ్ధిదారులను వారి వివరాలను అధికారులు మంత్రివర్యులకు, జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా, సంబేపల్లిలో ఫిబ్రవరి 1వ తేదీన పర్యటించడం జరుగుతుందని పర్యటన ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. సీఎం పర్యటన సందర్భంగా గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి సంబేపల్లి మండలంలోని మోటకట్ల గ్రామం, పిఎన్ కాలనీ సమీపంలో నిర్మించే హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మోటకట్ల గ్రామం, పిఎన్ కాలనీ నందు హెలిపాడ్ నిర్మాణ పనులు జాగ్రత్తగా చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. హెలిపాడ్ ల్యాండ్ అయ్యే ప్రాంతంలో చిన్నపోరక పుల్ల కూడా ఉండకుండా హెలిపాడ్‌ను తీర్చిదిద్దాలన్నారు. హెలిప్యాడ్ నుండి సీఎం వెళ్లే రహదారి పొడవునా ప్రజలు ఎటువంటి తోపులాటకు గురి కాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

# అన్నీ దేశాల్లోను అక్రమ వలసలే

అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. దేశంలో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కు పిలిపించుకునేందుకు ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలి' అంటూ శ్వేతసౌధం తాజాగా చేసిన ప్రకటన ఆహ్వానించదగినదే. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు.



డొనాల్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే వలసలపై కొరడా ఝుళిపిస్తామని చేసిన ప్రకటనను నాలుగు రోజుల్లోనే అమల్లో పెట్టేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో అక్రమ వలసదారుల్ని అరెస్టులు చేయడం ప్రారంభించారు. వీరిని ప్రత్యేక ఆర్మీ విమానంలో గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారు. దీంతో మిగిలిన వారికి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వలసదారులపై ట్రంప్ సర్కార్ ఇవాళ కఠిన చర్యలు ప్రారంభించింది. ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల తర్వాత భారీ ఆపరేషన్ చేపట్టిన అధికారులు.. వందలాది మంది అక్రమ వలసదారులు అరెస్టు చేశారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దీనిపై స్పందించారు. అమెరికా అధికారులు 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారని, సైనిక విమానాన్ని ఉపయోగించి వందల మందిని దేశం నుంచి తరలించినట్లు ప్రకటించారు. అనుమానిత ఉగ్రవాది, ట్రెన్ డి అరగువా ముఠాలోని నలుగురు సభ్యులు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడిన అనేక మంది అక్రమార్కులతో సహా 538 మంది అక్రమ వలస నేరస్థులను ఇవాళ అమెరికా ప్రభుత్వం అరెస్టు చేసినట్లు ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద వలసల బహిష్కరణ ఆపరేషన్ జోరుగా సాగుతోందని ఆమె తెలిపారు. తమ దేశం సరిహద్దులను రక్షించడానికి ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైట్ హౌస్ ప్రివ్యూ విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అరెస్టు చేసిన కొంతమంది వ్యక్తుల పేర్లు , వారు చేసిన నేరాలను విడుదల చేశారు..ఏ దేశానికైనా అక్రమ వలసదారులు గుదిబండలా మారతారనేది నిర్వివాదాంశం. అయితే వారిని వెనక్కు పంపేందుకు విధివిధానాలంటూ ఉండాలి. లేనిపక్షంలో విమర్శలకూ, వివాదాలకూ దారితీస్తుంది. ఇప్పుడు అగ్రరాజ్యం విషయంలో జరుగుతున్నదదే. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే అమెరికా అక్రమ వలసదారుల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని గమనించి, ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. లేడికి లేచిందే పరుగన్నట్లు డొనాల్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి వారం రోజులైందో లేదో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడం మొదలుపెట్టారు. తమ దేశంలో తిష్ఠ వేసుకుకూర్చున్న వేలాదిమంది విదేశీయుల్ని ఉన్నపళంగా, కట్టుబట్టలతో వెనక్కు పంపుతున్నారు. తాను అధికారంలోకి వస్తే అక్రమ వలసదారుల్ని వెనక్కి పంపుతానంటూ ట్రంప్ మొదటినుంచీ చెబుతూనే ఉన్నారు. వలస విధానాన్ని మార్చేస్తాననీ, ప్రపంచంలోనే అత్యంత భారీ డిపోర్టేషన్ చేపడతాననీ హెచ్చరించారు కూడా. ఇప్పుడు అన్నంతపనీ చేస్తున్నారు. అమెరికాను స్వర్గధామంగా భావిస్తూ, అక్కడ ఉద్యోగావకాశాలు సంపాదించి, గ్రీన్ కార్డు సాధించి, అక్కడే స్థిరపడిపోవాలనేది అనేకమంది కల. వీలైతే సక్రమ మార్గంలో, లేనిపక్షంలో అక్రమంగా ఆ దేశంలోకి చొరబడేవారు ఏటా వేల సంఖ్యలోనే ఉంటారు. అక్రమంగా వలస వచ్చినవారు పిల్లల్ని కని, వారికి అమెరికా పౌరసత్వం లభిస్తే చాలనుకుంటారు. ఇప్పుడు ఇదే ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతోంది. అక్రమంగా తమ దేశంలోకి చొరబడి, తమ దేశీయుల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాకుండా, నేరాలకు ఘోరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు పెనుసవాలుగా పరిణమిస్తున్నారన్న ట్రంప్ వాదన కాదనలేని సత్యం. దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారితోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడేవారిని నిర్బంధించే బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ట్రంప్ తన కత్తికి పదును పెట్టారు. ఆయన ఆదేశాల మేరకు రోజుకు రెండువందల మందికి పైగా అక్రమ వలసదారుల్ని గుర్తించి, వారిని వెనక్కి పంపే బృహత్ కార్యాన్ని ఇమిగ్రేషన్ అధికారులు నెత్తికి ఎత్తుకున్నారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలకు చెందిన అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపిస్తున్నారు. బ్రెజిల్ వలసదారుల్ని కనీస సౌకర్యాలు సైతం లేని విమానంలో చేతులకు బేడీలు వేసి పంపిన వైనం వివాదాస్పదమైంది. ఇది మానవహక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇలాంటి ఆందోళనలను, నిరసనలను ట్రంప్ లెక్కచేయడం సరికదా, అలాంటి దేశాలను నయానో భయానో బెదిరించి మరీ దారికి తెచ్చుకుంటున్నారు. తమ దేశానికి వలసదారుల్ని తీసుకొచ్చే అమెరికా విమానాలను అంగీకరించబోమంటూ ప్రతిఘటించిన కొలంబియాపై భారియెత్తున సుంకాలు విధిస్తామని హెచ్చరించడం ద్వారా డోనాల్డ్ ట్రంప్ ఆ దేశం మెడలు వంచగలిగారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసేందుకు కంకణం కట్టుకున్న ట్రంప్, ఇందులో భాగంగా తాను అధ్యక్షుడైన తొలి రోజునే జన్మతః పౌరసత్వంపై వేటు వేశారు. పనిలోపనిగా అక్రమ వలసల బెడద ఎక్కువగా ఉన్న మెక్సికో సరిహద్దుల వద్ద జాతీయ అత్యయిక పరిస్థితిని విధించి, వలసల నిరోధానికి పదివేల మంది సైనికులను మోహరించాలని నిర్ణయించారు. అక్రమ వలసల పట్ల డెమోక్రాట్ల ఉదాసీన వైఖరిని ఎండగట్టడం ద్వారా ఎన్నికల్లో ఆయన ఎంతో లబ్ధి పొందారు. అంతమాత్రాన డెమోక్రాట్లు అక్రమ వలసలకు సానుకూలమని అనుకోవడానికి లేదు. దేశ వలస విధానాన్ని సంస్కరించాలని, అందుకు చట్టాల్లో మార్పు అవసరమన్నది వారి అభిప్రాయం. అక్రమ వలసల మాటున నేరగాళ్ల ముఠాలు అమెరికాలో తలదాచుకుంటున్నాయన్నది ట్రంప్ వాదన. వారిలో ఉగ్రవాదులు కూడా ఉన్నారని, వారివల్ల దేశభద్రతకు ముప్పు పొంచి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో వాస్తవం లేకపోలేదు. అమెరికాలో సగటున ఇంటికొకరు ఎలాంటి ఆధారాలు, పత్రాలు లేకుండా ఉంటున్నట్లు అంచనా. దేశ జనాభాలో ఐదు శాతం మంది అక్రమ వలసదారులేనని ఓ సర్వేలో తేలింది కూడా. ఇలా దేశంలో సుమారు 11 లక్షల మంది అక్రమంగా చొరబడి, తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివారిని వెనక్కు పంపడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. అయితే వలసల నిరోధానికి ఆయన చేపడుతున్న విధానమే ప్రస్తుతం ప్రపంచ దేశాల ఆగ్రహానికి కారణమవుతోంది.




## బడ్జెట్ కసరత్తు షురూ..

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. బడ్జెట్ సమయంలో, ప్రజలు స్టాక్ మార్కెట్ పై కూడా నిఘా ఉంచారు. మన కేంద్రబడ్జెట్.. ఎన్నో ఆశలు.. మరెన్నో అంచనాలు.. ఇంకెన్నో సంకేతాలతో బడ్జెట్ 2025 రాబోతోంది. ఏ రంగానికి ఎంత కేటాయిస్తారో ఇప్పటికే నిపుణులు ఓ అంచనాకొస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా ముఖ్యమైన మార్పుల దిశగా పయనించవచ్చని తెలుస్తోంది. సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 202526కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీత వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్‌పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురు చూస్తున్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తారన్న చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రైతుల నుంచి కొన్ని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎస్‌పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్‌లో తీపికబురు చెబుతుందన్న ఆశతో రైతాంగం ఉంది. ఈసారి కేంద్రబడ్జెట్ రైతుసంక్షేమంగా ఉండొచ్చని విశ్లేషణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంది రైతాంగం. అన్నదాత ఆదాయాన్ని పెంచడంతో పాటు అనేక కీలకాంశాలు బడ్జెట్‌లో ఉండబోతున్నాయని తెలుస్తోంది. జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇది GDPకి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆర్థిక సర్వే 202324 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది. మరోవైపు దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంపీ కనీస మద్దతు ధరకోసం పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో వేలాదిమంది రైతులు నిత్యం నిరసనలు జరుపుతున్న పరిస్థితి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. బడ్జెట్ నేపథ్యంలో అందరి దృష్టి ఇప్పుడు MSPపైనే ఉంది. అలాగే రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని... కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు. రైతు డిమాండ్లపై కేంద్రం ఇప్పటికే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితికి సంబంధించికూడా గుడ్‌న్యూస్ కేంద్రం చెప్పనుందని టాక్. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించే రుణ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అవకాశం ఉంది., రైతులకు ఆపన్న హస్తంగా ఉంటోంది కిసాన్ క్రెడిట్ కార్డ్ . ఈ కార్డు ద్వారా రైతులకు రుణాన్ని పలు దఫాలుగా ఇస్తారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. అయితే రాబోయే బడ్జెట్ లో ఈ లిమిట్‌ను మరో 2 లక్షలు పెంచి మొత్తం 5 లక్షలుగా నిర్ణయించే ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఇది రైతులకు చాలా ఉపయోగపడనుంది. మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయపడుతుంది. దీని ద్వారా గ్రామాల ఆర్థిక వ్యవస్థలోనూ అభివృద్ధి పెరుగుతుంది. వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కంటే 15 శాతం అధికంగా రూ.1.75 లక్షల కోట్లు కేటాయించవచ్చని అంచనా. దేశంలో వ్యవసాయోత్పత్తుల సరఫరాను పెంచడంతో పాటు ఎగుమతులపై ఎక్కువ ప్రాధాన్యతను బడ్జెట్ లో ఆలోచించవచ్చు. 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను 50 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి. వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్‌న్యూస్‌లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఆదాయం కూడా పెద్దగా పెరగడం లేదు. ప్రజల్లో ఉన్న ఈ అసంతృప్తిని చల్లార్చేందుకు, మార్కెట్‌లో డిమాండ్‌ను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తులు చేస్తున్నట్లు గట్టిగానే ప్రచారం జరుగుతోంది. అయితే ఫిబ్రవరి ఒకటి విడుదల ఎలా ఉంటుందన్నది ఇప్పుడు అసలు పాయింట్..!

## మొనాలిసాకు ఆఫర్ వచ్చేసింది



బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ప్రకటించాడు. ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకున్నాడు సనోజ్. ఇచ్చిన మాట ప్రకారం ఆయన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని ఖర్గోన్ జిల్లా మహేశ్వర్‌లోని మోనాలిసా ఇంటికి వెళ్లారు. అక్కడ ఆమె తండ్రికి సినిమా పరిశ్రమ గురించి వివరించారు. అలాగే సందేహాలను క్లియర్ చేశారు. దీంతో ఎట్టకేలకు మోనాలిసా తండ్రి జై సింగ్ భోంస్లే కూడా తన కుమార్తె సినిమాల్లో నటించేందుకు అనుమతించారు. ఈ విషయాన్ని డైరెక్టర్ సనోజ్ మిశ్రా సోషల్ మీడియా వేదికగా పంచుకున్నరు. సనోజ్ మిశ్రా తెరకెక్కించనున్న 'ది డైరీ ఆఫ్ మణిపూర్' లో మోనాలిసా నటించనుంది. ఇందులో ఆమె రిటైర్డ్ ఆర్మీ అధికారి కూతురిగా కనిపించనుందని సమాచారం. దాదాపు 20 కోట్లు బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందించనున్నట్లు సమాచారం. ఈ సినిమా ద్వారానే బాలీవుడ్ స్టార్ హీరో రాజ్ కుమార్ రావు సోదరుడు అమిత్ రావు తెరంగ్రేటం చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుండగా, మోనాలిసా ఏప్రిల్ నుంచి షూటింగ్ కు హాజరు కానుందట. అక్టోబర్‌లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల తీసుకువచ్చేందుకు చిత్ర బృందం సన్నాహకాలు చేస్తోందట. ఇప్పటికే సోషల్ మీడియాలో ఫేమస్ అయిన మోనాలిసాకు యాక్టింగ్ క్లాసులు అవసరం అని డైరెక్టర్ సనోజ్ చెప్పారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి మరో నెలరోజుల సమయం ఉందని, అప్పటి వరకు మోనాలిసాకు యాక్టింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో మోనాలిసా పాత్రకు మంచి పేరు వస్తుందన్నాడు సనోజ్ మిశ్రా.

## డీఎస్సీ 2024 ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా అర్హత పొందిన

# అభ్యర్థులకు న్యాయం చేయాలి

- డీఎస్సీ 2024 ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా పోస్టులలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**జయభేరి, హైదరాబాద్ :**




డీఎస్సీ 2024 ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా పోస్టులలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని, స్పోర్ట్స్ కోటాలో అర్హత పొందిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం వద్ద ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయం ముందు అభ్యర్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగ నియామకాలకు శ్రీకారం చుట్టిందని, ముఖ్యంగా ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను పూర్తి చేశామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ రిక్రూట్మెంట్లో కొన్ని అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. ఇందులో ప్రధానంగా స్పోర్ట్స్ కోటా ఎస్జి పోస్టుల నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు. నోటిఫికేషన్ లో ఇచ్చిన ఫామ్ 2 కండిషన్ ను అడ్డుపెట్టుకొని కొందరు అక్రమార్కులు పంతుళ్ల పోస్టులను అమ్ముకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులకు డీఎస్సీ స్పోర్ట్స్ కోటా రిక్రూట్మెంట్లో ఉద్యోగాలు రాకపోవడంతో కొందరు అభ్యర్థులు కోర్టులను ఆశ్రయించారని, న్యాయస్థానాలు ఈ ఆరోపణలపై డీఎస్సీ బోర్డును ప్రశ్నించడంతో పాటు ప్రభుత్వం వెంటనే వీటిపై నిగ్గు తేల్చాలని ఆదేశాలిచ్చినా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతో స్పోర్ట్స్ కోటా రిక్రూట్మెంట్పై రీవెరిఫికేషన్ చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారని, స్పోర్ట్స్ కోటా ఎస్జీటీ టీచర్ పోస్టుల నియామకాలను రీవెరిఫికేషన్ చేయాలంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారన్నారు. దీని కోసం స్పోర్ట్స్ అథారిటీ సిబ్బందితో పాటు వ్యాయామ విద్య ఉపాధ్యాయులను అలాగే స్కూల్ ఎడ్యుకేషన్ సిబ్బందితో కమిటీలను ఏర్పాటు చేసి జీవో 74 ప్రకారం స్పోర్ట్స్ సర్టిఫికెట్ మెరిట్ ఆధారంగా జిల్లాల వారీగా ఎంపికైన వారి లిస్టును తయారు చేశారు. ఈ లిస్టు ఆధారంగా గత నెల 19 నుంచి మూడు రోజులపాటు 393 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను రీవెరిఫికేషన్ పూర్తి చేశారు. ఈ ప్రక్రియ పూర్తయి నెలరోజులు కావస్తున్నా ఇప్పటికీ మెరిట్ లిస్ట్ బయటికి రాలేదని,స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది ఆ లిస్టును వారి దగ్గర పెట్టుకున్నారన్నారు. పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయుల రివెరిఫికేషన్ లిస్టు ఇవ్వాలని అడుగుతున్నా తమ పని ఇంకా పూర్తిగా కాలేదంటూ దాటవేస్తున్నారని ఆరోపించారు. దీనికి అంతటికీ కారణం.. గతంలో స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగిన అక్రమాలను కవర్ చేసుకునేందుకు ఎత్తుగడలో భాగంగానే ఈ లిస్టు బహిర్గతం చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.

కేవలం వారం రోజుల్లో పూర్తి చేయాల్సిన పనిని 70రోజులు గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వెనుక పెద్ద తతంగం ఉందన్న విమర్శలు ఉన్నాయన్నారు. రీవెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా ఆ లిస్టును స్పోర్ట్స్ అథారిటీ అధికారులు స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులకు అందించకపోవడం వెనక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అంతటికి కారణం.. స్కూల్ ఎడ్యుకేషన్లో ఉన్న కొంతమంది అధికారులు, సిబ్బంది అలాగే స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది.. తమ తప్పులను బయట పడకుండా ఉండేందుకు వీటిని ఆలస్యం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయన్నారు. డీఎస్సీ రిక్రూట్మెంట్లో స్పోర్ట్స్ కోటా ఎస్జీటీ పోస్టుల నియామకాలను చేపట్టగానే డీఎస్సీలోని క్రీడా విభాగాలను చూసే అధికారులు.. అలాగే స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది కుమ్మక్కై అనర్హులకు ఉద్యోగాలిచ్చేందుకు పావులు కలిపారన్నారు. దీంతో అర్హులకు కాకుండా డబ్బులు ఇచ్చిన వారికి ఉద్యోగాలు వొచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారని వారు ఆరోపించారు. జాతీయస్థాయి పోటీలో పాల్గొన్న అభ్యర్థులు మాత్రమే ఫామ్ 2 సమర్పించాల్సి ఉండగా రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్న వారితో కూడా ఫామ్ 2ను సమర్పింపజేసి వారికి ఉద్యోగాలు వొచ్చేలా. కొందరు అధికారులు,ఉద్యోగులు అక్రమాలకు పాల్పడి లక్షలాది రూపాయలు పంచుకున్నారాన్న విమర్శలు వస్తున్నాయన్నారు. దీంతో అర్హులకు ఉద్యోగాలు ఇవ్వకుండా డబ్బులిచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వడంతో చాలా మందికి నష్టం జరిగిందన్నారు. రీవెరిఫికేషన్ లో ఈ తతంగమంతా బయటపడుతుందని భావించిన స్పోర్ట్స్ అథారిటీ సిబ్బందితో పాటు స్కూల్ ఎడ్యుకేషన్లోని కొందరు ఈ లిస్టును మరింత ఆలస్యం చేస్తూ ఉన్నతాధికారులు తీసుకునే చర్య నుంచి తప్పించుకునేందుకు యత్నిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అంతేకాకుండా స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ సీఎం కప్ స్పోర్ట్స్ హడావిడి సాకుగా చూపిస్తూ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన రీవెరిఫికేషన్ ప్రక్రియను కాలయాపన చేస్తూ అంతా పక్కన పడేసి సీఎం కప్పు విజయవంతం చేయడంపై దృష్టి సారించినట్లు నటిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయన్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఉన్నతాధికారులకు సరైన సమాచారం ఇవ్వకుండా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను అంతా పక్కకు పడేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు నిర్లక్ష్యం వల్ల తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన వాళ్ళు ఉద్యోగాలు చేస్తుంటే నిజమైన జాతీయస్థాయి క్రీడాకారులు ఉద్యోగాలు లేక కోటి ఆశలతో నిరీక్షిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని స్పోర్ట్స్ కోటా రిక్రూట్మెంట్ లో జరిగిన అక్రమాలను వెలికితీసి అర్హులకు ఉద్యోగాలివ్వకుండా డబ్బులు దండుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించి ఉద్యోగం పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శి మధు, పి. శివ కుమార్.. కార్యవర్గ సభ్యులు కళ్యాణ్, అనీల్ కుమార్, హేమంత్ కుమార్, అరుణ్... అభ్యర్థులు రాజేష్, హరికృష్ణ, వెంకటేష్, స్వామి, అనిరుధ్, కిరణ్, ప్రదీప్, నరహరి,విజయ్, ఉమ, జరీనా, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**జయభేరి, మేడిపల్లి :**

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నల్ల శోభారాణి మల్లప్ప S.A. పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. గురువారం TUTF రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి నల్ల శోభారాణి మల్లప్ప S.A. (Eng) పదవీ విరమణ మహోత్సవం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ తిరుమల పద్మావతి మినిగార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు నల్ల శోభారాణి మల్లప్ప దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ మేరకు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు.

## 'సత్యమేవ జయతే' అనే విశ్వాసం ప్రేరణగా..




**జయభేరి, ఘట్కేసర్ :**

దేశాన్ని స్వాతంత్ర్య సమరంలో ముందుండి నడిపించిన బాపు, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తి. ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత. నేడు "జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్ ల అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

GHMC బడ్జెట్ సమావేశాలలో ప్రశ్నించిన కారణంగానే మా కార్పొరేటర్ లను అక్రమంగా అరెస్ట్ చేసిన కాంగ్రెస్ సర్కార్. సభ్యులుగా ఉన్న బీఆర్ఎస్ కార్పొరేటర్ లు లేకుండా బడ్జెట్ ను ఆమోదించడం దుర్మార్గం. ఎలాంటి చర్చ జరగకుండా బడ్జెట్ ఆమోదించడం సరికాదు. బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. నగరంలోని ప్రజలు సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ వైఖరిపై ప్రజాస్వామ్య యుతంగా ప్రజాక్షేత్రంలో పోరాడతాం.



మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మిలిటరీ ఏరియాలో రోడ్డు డివైడర్ సంబంధిత సమస్యలు, కంటోన్మెంట్ బోర్డ్ సమస్యలు, అభివృద్ధి పనులపై కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్ వి నంజుందేశ్వరతో బొల్లారం లోని కార్యాలయంలో సమావేశం అవ్వడం జరిగింది. ఈ సమావేశం లో మన కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జుల విషయం పైన, మౌలిక సదుపాయాల మీద అదేవిధంగా కొన్ని రోడ్డు విస్తరణ పనుల గురించి, డిఫెన్స్ లాండ్స్ బదలు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 300 కోట్లకి సంబంధించి వాటి పనుల గురించి, అదేవిధంగా కొన్ని టెంపుల్స్ లో ఎంట్రీ ఇవ్వకపోవడం పైన ఆ గుడి కి సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో మాట్లాడడం జరిగింది. అలాగే ఎలవెటెడ్ కారిడార్ లో బాగంగా మెట్రో పొడిగింపు (జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు) అలాగే (సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు) జరిగే పనుల పైన చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లికార్జున ఇతర నాయకులు పాల్గొనటం జరిగింది.

**జయభేరి, ఉప్పల్**







## జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ విద్యార్థినులు

**జయభేరి, అబ్దుల్లాపూర్ మెట్టు, జనవరి 30:**

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధి లోని కుంట్లూర్ కు చెందిన విద్యార్థినులు లాంగ్ది పోటీల్లో విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కుంట్లూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీరాములు, శ్రీలత దంపతుల కుమార్తెలు యశశ్విని, యజ్ఞ స్థానిక వ్యాస్ మోడల్ స్కూల్ లో చదువుతున్నారు. చిన్ననాటి నుండే క్రీడలపై ఆసక్తి ఉన్న యశశ్విని, యజ్ఞ లాంగ్ది పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటుతున్నారు. ఇటీవల కాటేదాన్ రవీ బ్రిలియంట్ స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తమిళనాడులో ఈ నెల 31 నుండి వచ్చే రెండవ తారీకు వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థినులను వ్యాస్ మోడల్ స్కూల్ కోచ్ లు నీలేష్, శేఖర్, గ్రామస్థులు అభినందించారు.

## మహాత్ముడికి గులాబీల వినతి పత్రం



**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండల్ లో సోమారపు రాజయ్య టిఆర్ఎస్ మండల అధ్యక్షులుఆధ్వర్యంలో మహాత్ముడికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ లో ఏ పని సక్రమంగా జరగడంలేదని ఆరోపించారు. రైతుబంధు, రైతు భరోసా, కళ్యాణ్ లక్ష్మి, 6 గ్యారంటీల లో ఏ ఒక్కటి కూడా సక్రమంగా జరగడంలేదని గాంధీజీకి వినతి పత్రం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సోమారపు రాజయ్య, బిల్ల వెంకట్ రెడ్డి, పైడిపల్లి రవి, ఇంకా టిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఆరు హామీలలో నాలుగు గ్యారంటీలు విజయవంతం

**జయభేరి, ఘట్కేసర్ :**



ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు M ముత్యాల్ యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలల్లో నాలుగు గ్యారంటీలు విజయవంతంగా అమలు చేశారాని..

1. రూ.500లకే గ్యాస్ సిలిండర్. 2. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం. 3. రైతు భరోసా.. ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.12,000 పెట్టుబడి సాయం. 4. గృహజ్యోతి ఈ పథకం కింద ఇళ్లల్లో వాడే 200 యూనిట్ల కరెంటు ఉచితం.

అంతే కకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న ముఖ్య మంత్రి గారికి, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి చేయడమే ముఖ్య ఉద్దేశంగా మన ముఖ్య మంత్రి గారు,కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీల అమల్లోకి 'మహాలక్ష్మి' స్కీమ్ మొదలైంది. రూ .500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వటంతో పాటు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అనేది చాలా సంతోషం గారు ఉందన్నారు ఇప్పటికే రైతుబంధు నిధలు కూడా రైతు భరోసా ప్రకటించిన కాంగ్రెస్ సర్కార్... ఇవేకాకుండా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పాటు... ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ల పెంపు కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని అంతే కాకుండ ప్రతి వార్డు అధికారులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కోమిటి సభ్యులు కూడా ప్రతి వార్డు లో ఉన్న నిరుపేద ప్రజలను గుర్తించి వారికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, గడిచిన సంవత్సర కాలంలోనే ఇచ్చిన 6 సంక్షేమ పథకాల్లో 4 పథకాలను అమలులోకి తెచ్చిన ఏకైనా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలిపారు. BJP BRS పార్టీ లు అసత్య ప్రచారాలు చేస్తే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడుపు మల్లేష్, కుత్తడి రవీందర్, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజు, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మాజి రైతు సామానవ్య అధ్యక్షులు అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వెంకట రమణ, మాజీ ఆలయ చైర్మన్ చిత్తరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సల్లూరి నర్సింగ్ రావు, కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, మాజీ ఆలయ డైరెక్టర్ మెరుగు నరేష్గౌడ్, మొయినార్టీ సీనియర్ నాయకులు కాయుమ్, మల్లేష్ యాదవ్, రహీమ్, మాధవ్ రెడ్డి, NSUI నాయకులు సాయి చరణ్ రెడ్డి, M మేకల సునీల్, సల్మాన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించు..!

- కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం
- 420 హామీలను వెంటనే నెరవేర్చాలని పీర్జాదిగూడ బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**జయభేరి, మేడిపల్లి :**




ఓ మహాత్మ కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నగర పరిధిలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికి 420 రోజులు అయిన సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారెంటీలు, 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, యాసారం శ్రీనివాస్, కర్రే కుమార్, వెంకన్న, శంకర్, కిరణ్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## సింగిరెడ్డి పద్మారెడ్డిని ఘనంగా సన్మానించిన డివిజన్ మహిళలు

- డివిజన్ ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ గా సింగిరెడ్డి పద్మారెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ ఆధ్వర్యంలో సింగిరెడ్డి పద్మారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేసి 5వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు రేణుక, నీతు, లక్ష్మి గీత, రాధిక, సుశీల, లత, శైలజ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంకు ఆహ్వాన పత్రిక అందజేతా

- శ్రీ వసంత పంచమి వేడుకలకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరిన కమిటి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, వర్గల్, జనవరి 30 :**

శ్రీ వసంత పంచమి పర్వదినాన వర్గల్ శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన జరగనున్న శ్రీ వసంత పంచమి వేడుకల ఆహ్వాన పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి సంపూర్ణ కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. చదువుల తల్లి శ్రీ విద్యాధరి క్షేత్రాన్ని ఇప్పటికే పలు సందర్భాల్లో సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సంపూర్ణ సహకారాలు ఉంటాయని వివరించారు. వారితో పాటుగా మాజీ ఎంపీపీ మోహన్ కూడా ఉన్నారు.

## మహాత్మాగాంధీకి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

- 420 రోజుల కాంగ్రెస్ పాలనపై 420 మోసాలపై గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేత



**జయభేరి, పరకాల, జనవరి 30:**

మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు ఈ అసమర్థ ప్రభుత్వం కళ్ళు తెరిపించి ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించి ఈ చేతకాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించి ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాపాడాలని మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేసారు.

## గొన్నా ఇంజనీరింగ్ కాలేజీలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్




**జయభేరి, పరవాడ:**

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గొన్నా ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు పోలీస్ శాఖ అధికారులు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు సైబర్ భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.డీఎస్పీ పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల ప్రమాదాలు, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత డేటా భద్రత, పాస్వర్డ్ రక్షణ, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, ఫిషింగ్, హ్యాకింగ్ వంటి కీలక అంశాలను వివరించారు.

# రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసరపు ఆరోపణలు

- బడుగు వర్గాల యువకుడు రాజకీయాల్లో ఉండకూడదా!
- నిరాధరమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి
- కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు

**జయభేరి, మేడిపల్లి :**



నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లోకి వచ్చి ఆటు రాజకీయాల్లో ఇటు వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాధారామైన ఆరోపణలు చేస్తూ తనతో పాటు, తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గూరి చేస్తూ తనను ఇబ్బందుల పాల్జేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు అన్నారు.గురువారం నాడు దేవేందర్ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేఖరులతో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లోని రిక్షపుల్లర్ కాలనీలో తన తండ్రి రిక్ష కార్మికుడిగా,నా తల్లి పలు ఇండ్లలో పని చేసి మమ్మల్ని ఈ స్థాయికి వచ్చానని నేను చదువు పూర్తి కాగానే ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల సహకారంతో చిన్నపాటి వ్యాపారం మొదలు పెట్టి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అయితే 2020 సంవత్సరంలో వచ్చిన కార్పొరేషన్ ఎన్నికలలో తనను పోటీ చేయకుండా అడ్డుకున్నారని అయిన పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి గెలిపించానని అన్నారు.అప్పటి నుండే తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించి తనను ఇబ్బందుల పాల్జేశారను వాపోయాడు.

నేను ఉన్న లేకున్నా మా కాలనీలో జరిగే ప్రతి అంశాన్ని తనకు ఆపాదిస్తూ తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ తనను తన కుటుంబాన్ని అప్రతిష్టకు గురి చేస్తున్నారని అన్నారు.తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొంతమంది బోడుప్పల్ పెద్దమనుషులు నోరు తెరిస్తే బతుకువచ్చినోళ్ళు అని మా ఇండ్ల దగ్గరికి వచ్చి దాడులు చేస్తున్నారు.బూతులు తిడుతున్నారు. అంటే బ్రతికి వచ్చిన వాళ్ళు రాజకీయం చేయొద్దా నా యువసేన మిత్రులను తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది చేస్తున్నారు.

కొంతమంది పత్రిక మిత్రులు నాపై తప్పుడు రాతలు రాస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో నా భవిష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ గొడవ జరిగిన కొంతమంది నా పేరుతో మీడియా ముందల నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇక్కడ గొడవలు జరగడానికి కారణం బోడుప్పల్ కొంతమంది పెద్ద మనుషులు సృష్టిస్తున్నారు. అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ల కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి, బైరు మధు, కర్ర బీరప్ప, స్థానిక శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త సోమేశ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజం వృత్తిని అపవిత్రం చేస్తే ఊరుకునేది లేదు

- జర్నలిజం వృత్తికి మచ్చ తెస్తున్న నకిలీ ముఠాలకు తగినరీతిలో బుద్ది చెప్పక తప్పదు
- టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ హెచ్చరిక

**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**





సమాజ జ్ఞానం, జర్నలిజం విలువల పట్ల అవగాహనా లేకుండా, జర్నలిస్టుల పేరుతో సంచరిస్తూ, దోపిడికి పాల్పడుతూ పవిత్రమైన జర్నలిజం వృత్తికి మచ్చ తెస్తున్న నకిలీ ముఠాలకు తగినరీతిలో బుద్ది చెప్పక తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఖాజావిరాహత్ అలీ హెచ్చరించారు. గురువారం గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన గజ్వేల్ నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం, యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి విరాహత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల పేరుతో కొన్ని అసాంఘిక శక్తుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని, ప్రజలను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి ముఠాల కదలికలపై తమ సంఘం కన్నేసి పెట్టిందని, ప్రజాకోర్టులో వారికి శిక్ష పడేలా చర్యలు చేపడుతున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు. సుదీర్ఘ సామాజిక చరిత్ర కలిగి ఉన్న గజ్వేల్ ప్రెస్ క్లబ్ ను స్థాపించి 25యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా రజతోత్సవాలు జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఇండ్లు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల మంజూరీ తదితర సంక్షేమ చర్యల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్నెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**జయభేరి, నల్గొండ జిల్లా :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ లకు ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ, వారి శిష్య బృందం చే పూర్ణకుంభంతో ఆహ్వానం పలికినారు జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, బిలియ నాయక్, నీల రవి కుమార్, ఆలయం అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, నీల బుచ్చయ్య, గట్టు మోహనయ్య, నేలటి కృష్ణయ్య,సహాయ కార్యదర్శి సముద్రాల వేణు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు మరిచినా కాంగ్రెస్ ప్రభుత్వం

- గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వంటేరు ప్రతాపరెడ్డి

**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 420 హామీలు అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్న నేటికీ హామీలు అమలు కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అలవి గాని 420 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మోసం చేసిందన్నారు.420 హామీలు ఇచ్చి ఇప్పటికి 420 రోజులు గడుస్తున్న కనీసం కాంగ్రెస్ ప్రభుత్వానికి అసమర్థ రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్లు కూడా లేదని వంటేరు ప్రతాపరెడ్డి ఎద్దేవ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక పూటకో మాటతో రోజుకో డైవర్షంతో రాజకీయ లబ్ధి పొందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన వారికి ఆదాయపరిమితిని పెంచి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 6 లక్షల 47 వేల 479 నూతన రేషన్ కార్డులను కెసిఆర్ ఇచ్చారన్నారు, కుటుంబంలో ఎంతమంది ఉన్నా ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారన్నారు, కానీ ఏ రోజు కూడా రేషన్ కార్డుల జారీ చారిత్రాత్మకమని కేసీఆర్ చెప్పుకోలేదన్నారు.ఇప్పుడున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను ఇవ్వకుండానే ఇదొక చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్రమని అని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదని ప్రతాప్ రెడ్డి తెలిపారు. కరోనా లాంటి గడ్డు కాలంలో సైతం కేసీఆర్ లాక్ డౌన్ లాంటి నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షేమ పరిస్థితులను ఎదుర్కొని ప్రభుత్వ హయాంలో 28 వేల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కేసిఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు.రైతు కూలీలకు 12,000 బూటకమన్నారు రైతుబంధు 10000 బిక్ష రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్న రైతులకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు.

గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఎకరాకు 10000 చొప్పున 11 దఫాలుగా దాదాపు 73 వేల కోట్ల రూపాయలను నేరుగా రైతు ఖాతాలో జమ చేశారన్నారు.గురుకుల పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కల్తీ ఆహారం తిని దాదాపు 55 మంది కి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారని తెలిపారు.పెద్ద కేసీఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరల ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కల్పిస్తే నేడు అధికార దాహంతో రాజ్యమేలుతున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల పొట్ట కొట్టి ఉపాధి లేకుండా చేసి దాదాపు 30 మంది చేనేత కార్మికులు మరణానికి కారణమైందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయలు ఇవ్వడం లేదన్నారు, చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీల వారి పంపిణీ లేదన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, బెండ మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, హజ్ కమిటీ మాజీ మెంబర్ జాఫర్ ఖాన్, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు, గోపాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, శ్రీధర్, సీనియర్ నాయకులు నర్సింగరావు, ఆకుల దేవేందర్, మాజీ ఎంపిటిసి బయ్యారం గలెంక నరసింహులు, భూపాల్ రెడ్డి, ఆర్కే శ్రీనివాస్, కటిక శ్రీను, ఆంజనేయులు, పాల రమేష్ గౌడ్,కో ఆప్షన్ ఉమర్, అహ్మద్, మద్ది నరేందర్, వాజిద్, కనకరాజు, బిక్షపతి, తదితరులు ఉన్నారు.

## చదువుతోనే బంగార భవిష్యత్తు

- చదువుతోపాటు విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు ఐటీ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు బోధించారు..



**జయభేరి, మేడ్చల్/ ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మండలంలోని ప్రతాప సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వార్షికోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి వెలిగించారు..

మంత్రి మాట్లాడుతూ... చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని, అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారిని వెన్నంటి ఉండి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో చిత్తశుద్ధి కృతనిశ్చయంతో చిన్నారులు ముందుండాలని కోరారు..

తరువాత మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్ని సౌకర్యాలు అందించడం జరుగుతుందని వీటిని వినియోగించుకుని విద్యార్థులు రేపటి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దికోవాలని కోరారు..స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డీఈవో అందరికీ స్వాగతం పలికారు..విద్యార్థులు చేసిన నృత్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి..

# ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేలా చూడు తల్లి..!

- ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రభుత్వం బేషరతుగా అమలు చేయాలి
- కొండపోచమ్మ ఆలయంలో ఎమ్మార్పీఎస్ నేతల ప్రత్యేక పూజలు
- ఫిబ్రవరి 07 నా జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతల పిలుపు



**జయభేరి, జగదేవపూర్, జనవరి 30 :**

మండలంలో చాట్లపల్లి తిగుల్ నర్సాపూర్ జంగారెడ్డి పల్లి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ మరియు ర్యాలీలు నిర్వహించారు.ప్రభుత్వం బేషరతుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు..వేల గొంతుల కార్యక్రమానికి మాదిగ ఉపకూలాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్, MEF, నేతలు చెబర్తి యాదగిరి,పోసాన్ పల్లి రాజు మాసపాక యాదగిరి,జంగని బాలకృష్ణ, బాబు,పైస స్వామి పిలుపునిచ్చారు. బుధవారం జగదేవపూర్ మండలంలో చాట్లపల్లి, జంగంరెడ్డిపల్లి, తిగుల్ నర్సాపూర్ గ్రామాల్లో ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరించారు.
కొండపోచమ్మ ఆలయంలో ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేలా చూడు తల్లి అంటూ అమవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరురా డప్పుల చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ 30సంవత్సరాల నుండి అలుపెరుగనిపోరాటం చేసింది అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించిన నుండి మాదిగలకు మాత్రమే కాదు సబ్బండ వర్గాల కోసం పని చేసిందని తెలిపారు.
ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారానే అందిన ఫలాలు నేడు అన్ని కులాలు పొందుతున్నాయని తెలిపారు.సబ్బండ వర్గాల ప్రజా ప్రయోజనాల కోసం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన సంఘము అని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం రావడం మంద కృష్ణ మాదిగ కృషి అని అన్నారు. ఎబిసిడి వర్గీకరణ అమలు జరిగితే మాదిగలతో మాదిగ ఉపకులలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం వర్గీకరణ అవసరమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు తపెట్ల కరుణాకర్, మల్లేశం, అభినర్సింలు గడ్డం సురేందర్, చాట్లపల్లి గ్రామ అధ్యక్షులు కిరణ్ కుమార్, తీగుల్ నర్సాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక నర్సంలు, జంగారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు మర్కుక్ నరసయ్య, గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక కనకయ్య మాజీ సర్పంచ్ కుమార్ ఉపసర్పంచ్ నర్సింలు గ్రామ పెద్దమనుషులు, యువకులు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి కబ్జాదారులుపై తగు చర్యలు తీసుకోవాలి

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తిక్కవానిపాలెం గ్రామంలో గల చీపురుపల్లి తూర్పు ఖండంలో సర్వే నెం 321 లో ముత్యాలమ్మ పాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మొత్తం 4.41 సెంట్లు భూమిని 1997 సంవత్సరంలో ఎన్టీపీసి భూసేకరణ లో తీసుకోవడం జరిగినది ఇతను మరల మిగిలి ఉన్న భూమిని కూడా మొత్తం 3.98 సెంట్లు మాత్రమేనని ప్రభుత్వాని, రైతులను మోసం చేసి ఎన్టీపీసిలో పోయిన భూమికూడ కలిపి మొత్తం విస్తీర్ణం 8.39 సెంట్లు భూమికి పాస్ పుస్తకం పోందివున్నాడని దీనిపై తగు విచారణ జరిపి ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగాని మోసం చేసిన వ్యక్తి పై చట్టపరమైన తగు చర్యలు తీసుకోని అతను అక్రమంగా పాస్ బుక్లో వ్రాయించికున్న విస్తీర్ణం 4.41 సెంట్లు భూమిని తిరిగి స్వాధీనం చేసుకోని పాస్ పుస్తకం రద్దు చెయ్యాలని తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను మరియు పేదపాడు రైతులు పరవాడ తహసీల్దారుకు పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ పాలెం మత్స్యకార నాయకులు చింతకాయల సూజాత ముత్యాలు, తిక్కాడ అమ్మోరు, తిక్కాడ నరసింగరావు, సూరాడ ఎర్రయ్య తదితర పెదపాడు రైతులు పాల్గొన్నారు.

## అమరవీరులను జ్ఞాపకం చేసుకుని రెండు నిమిషాలు మౌనం




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ లో మార్టిన్స్ డే (అమరవీరుల దినోత్సవం) నిర్వహించినారు. స్వాతంత్రంలో పోరాడిన అమరవీరులను జ్ఞాపకం చేసుకుని రెండు నిమిషాలు మౌనం పాటిస్తు నివాళులు సమర్పించి వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ, ఐక్యవేసి కోఆర్డినేటర్ జ్ఞానేశ్వరి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ మినేశ్వరి, యూనిట్ 2ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్యామల, విద్యార్థినిలు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


## బాపుకు ఘన నివాళి

**జయభేరి, హైదరాబాద్, జనవరి 30**

దేశవ్యాప్తంగా జాతిపిత మహాత్మాగాంధీకి ప్రముఖులు నివాళులు అర్పించారు. జనవరి 30న గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాపు ఘాట్‌లో నివాళులు అర్పించారు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , సీఎం రేవంత్‌రెడ్డి. అక్కడే కూర్చుని కాసేపు మౌనం పాటించారు. ఆ తర్వాత పాఠశాల పిల్లలతో ముచ్చటించారు.వీరితోపాటు పలువురు మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు ఉన్నారు.

# పేదలకు ఇండ్లు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

- అర్హులకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దిగడం దారుణం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ కరువు
- కేసీఆర్ ఇలాఖాలో డబుల్ బెడ్రూంల కేటాయింపులో అర్హులకు మొండిచేయి
- కాంగ్రెస్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**

పదేళ్ల కేసీఆర్ పాలనలో అర్హులకు ఇండ్లు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, రాష్ట్రవ్యాప్తంగా పారదర్శకంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలకు దిగడం దారుణంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల తీరుపై మండిపడ్డారు. బుధవారం ఆమె గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ సభల నిర్వహణ దేవుడెరుగని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజకు స్వేచ్ఛ కరువైందని, ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ కు దక్కిందని, ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం అపహాస్యం చేసిందని, రైతులకు బేడీలు వేసిన ఘన చరిత్రను బిఆర్ఎస్ ప్రభుత్వం మూట కట్టుకుందని సారిక శ్రీనివాస్ రెడ్డి విమర్శలు చేశారు. ప్రజాపాలనలో రేవంత్ సర్కారు ప్రజల వద్దకే పాలనను చేరువ చేసే ఉద్దేశ్యంతో గ్రామసభలు నిర్వహిస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దానిని అడ్డుకుంటున్నారని సారికరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరడం బిఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేనట్టుందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చుకున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానికి వర్తిస్తుందని అన్నారు. ప్రజల సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేయడం ద్వారా అసలైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.
అభివృద్ధిని అడ్డుకొని బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి నిరోధకులుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేదలకు 12000 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం, రైతులకు రైతు భరోసా, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని సారిక శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇలాఖాలో డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించడంలో అర్హులకు మొండి చేయి చూపారని ఆరోపించారు. బిఆర్ఎస్ చిల్లర చేష్టలు మానుకోకపోతే రానున్న రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతయన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు రాజకీయంగా బొందపెట్టే రోజు కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

# కృత్రిమ గర్భదారణ ద్వారా మేలు జాతి పెయ్యలను పొందవచ్చును



**జయభేరి, పరవాడ:**

పరవాడలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంకు పాడి రైతులందరూ తమ పశువులతో సంతోషంగా పాల్గొన్నారు. ఈ పశువైద్య శిబిరాలను సద్వినియోగ పరుచుకుని పాడిని అభివృద్ధి చేసుకోవాలని రైతులను ఉద్దేశించి చెప్పారు. లింగ నిర్ధారణ వీర్య నాళికలు ద్వారా ఆడపెయ్యలను పొందవచ్చని, కృత్రిమ గర్భదారణ ద్వారా మేలు జాతి పెయ్యలను పొంది తమ పాడిని పెంచుకోవాలని సూచించారు.శాస్త్రీయ పద్ధతులను అవలంబించి మేలు జాతి పశువులను అభివృద్ధి చేసుకుని రైతులందరూ పాల దిగుబడిని పెంపొందించుకోవాలని కోరారు.
పరవాడ, లంకెలపాలెం పశువైద్య శాల పరిధి లోని తానాం గ్రామాలలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని, తమ పశువైద్య సిబ్బంది 240 పశువులకు వైద్య సేవలు అందించారని, పశువులకు, గొర్రెలకు, మేకలకు నట్టలు నివారణ మందులు త్రాగించి, వ్యాధి నిరోధక టీకాలు,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశు బీమా, పశుగ్రాస విత్తనాలు, చాఫ్ కట్టర్స్(గడ్డి కోసే యంత్రాలు), మిశ్రమ దాణా పథకాలను సద్వినియోగం చేసుకుని పశు సంపదను, పాడి ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పరవాడ పశు సంవర్థక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణకీర్తి, లంకెలపాలెం పశు వైద్యులు డా.అశ్విని ప్రఫుల్ల,వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.సురేష్‌కుమార్,పశు సంవర్థక శాఖ సిబ్బంది శ్రీనివాస్, కల్యాణి, కృష్ణ, పశు సంవర్థక సహాయకులు బాలాజీ, భాస్కర్, లక్ష్మణ్, శ్రీను, తానాం పాడి రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## వియాష్ లైఫ్ సైన్స్ ఫార్మా పరిశ్రమపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**జయభేరి, పరవాడ:**

పరవాడ ఫార్మాసిటీలో ఉన్న వియాష్ లైఫ్ సైన్స్ ఫార్మా పరిశ్రమపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం పరిశ్రమ నుండి వ్యర్థ రసాయనక జలాలు భారీ ఎత్తున పైప్ లైన్ పగిలి లీక్ కావడంతో తీవ్రమైన దుర్వసనతో సమీపంలో ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు తీవ్ర కాలుష్యంతో అల్లాడుతున్నారని వ్యర్థ జలాలు కాలవలో, చెరువుల్లో వదిలేయడం వలన భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయని వెంటనే యాజమాన్యంపై ప్రాసిక్యూట్ చేయాలని కాలుష్యం కారణమైన యాజమాన్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## వసంత పంచమి వేడుకలకు రండి

- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు వర్గల్ క్షేత్ర ఆహ్వాన పత్రిక అందజేత



**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఫిబ్రవరి 3 వ తేదీన జరగనున్న శ్రీ వసంత పంచమి(శ్రీ పంచమి) వేడుకల ఆహ్వాన పత్రికను గురువారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆలయ కమిటీ సభ్యులు దేవత ఓంకార్, మాలె శ్రీనివాస్, సోమేశ్వర్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ప్రసాదం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. కాగా వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

## రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయండి

- దిశానిర్దేశం చేసిన ఎంపీ ఈటల రాజేందర్



**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**

మల్కాజిగిరి ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ గారిని కలిసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్.గజ్వేల్ పట్టణ బిజెపి నూతన అధ్యక్షులుగా ఇటీవలే రాష్ట్ర, జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ కలిశారు. అనంతరం మనోహర్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ వచ్చే స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి పెద్ద ఎత్తున చేరికలపై దృష్టి పెట్టాలని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు మాద్గురి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మంద వెంకట్ ముదిరాజ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ బాయ్స్ హాస్టల్స్ సందర్శన

- నూతన మెను అమలు చేయాలి
- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవి, తిరుపతి డిమాండ్



**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**

గజ్వేల్ పట్టణంలో ఉన్న బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ హాస్టల్స్ సందర్శించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి. అనంతరం వారు మాట్లాడుతూ నూతన మెనూ మొదలైన కూడా అమలుకు నోచుకోలేని పరిస్థితి గజ్వేల్ హబ్ హాస్టల్లో ఉందన్నారు, స్కూల్ హాస్టల్స్ వార్డెన్లు సమయానికి రావట్లేదని అన్నారు, విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారు, బియ్యంలో పురుగులు ఉండడంతో విద్యార్థులు ఉదయం సమయంలో బయట టిఫిన్ చేసి వస్తున్నారన్నారు, నాసి రాకపు భోజనం పెడుతూ నీళ్ల చారు పోస్తున్నారు, రాత్రి మిగిలిన చారు ఉదయం టిఫిన్ లోకి వాడుతున్నారు, నూతన మెను అమలు చేయమంటే డబ్బులు ఎక్కువగా అవుతున్నాయని పాత మెను పెడుతున్నారు, మరియు ఈ హాస్టల్స్ ని పై అధికారుల తనిఖీలు లేవన్నారు వందల మంది ఉన్న విద్యార్థులకు న్యాయం చేయలేని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, డివిజన్ నాయకులు తిమ్మాపురం యాదగిరి, సందీప్, నిఖిల్ , దినేష్ తదితరులు ఉన్నారు.



## ఉపాధ్యాయులకు మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలి

**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**

టిపిటిఎఫ్ గజ్వేల్ మండల శాఖ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్, గజ్వేల్, బూరుగుపల్లి, కొడకండ్ల, ప్రజ్ఞాపూర్, తిమ్మక్కపల్లి, కోదండరామ్ పల్లి, గుండనపల్లి, రిమ్మనగూడ, ధర్మారెడ్డి పల్లి, కోమటిబండ, దాచారం పాఠశాలలో సమస్యల సేకరణ నిర్వహించారు.మోడల్ స్కూల్ పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మొదటి తేదీన జీతాలు ఇవ్వాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాపగారి పాపిరెడ్డి, జోన్ కన్వీనర్ జల్లెల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే గజ్వేల్ మండలంలో నూతనంగా జాయిన్ అయినా ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, కేజీబీవీ ల సమస్యలు పరిష్కరించాలని, ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు పంబాల ఎల్లయ్య, జిల్లా కౌన్సిలర్ దమ్మని మల్లయ్య, ఆకుల శ్రీనివాస్, నాయకులు, పెంటయ్య, మోహన్ రావు, ఓటకారి శ్రీనివాస్, పోచయ్య, ఎర్రవాడ నరసింహులు, పరమేశ్వర్, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

- ముఖ్య అతిథిగా కట్కూరి



**జయభేరి, పరకాల, జనవరి 30:**

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధంతో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన భారత జాతిపిత మహాత్మా గాంధీ అని, ఈరోజు ఆయన వర్ధంతి జరుపుకోవడం దివ్యస్మృతికి నివాళులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడెల్లి సదన్ కుమార్, దావు పరమేశ్వర్, బొచ్చు మోహన్, మడికొండ చెంగల్ రావు, మైనార్టీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షులు ఎండి అలీ, యూత్ నాయకులు మచ్చ సుమన్, మంద శివ శంకర్, మంద వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ నాయకులు సుంకరి దిలీప్, సాధు రోహిత్, జిల్లెల్ల అనిల్ బొచ్చు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ 420 హామీలకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

- బండి రజనీ, అధ్యక్షులు హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ



**జయభేరి, హసన్ పర్తి, జనవరి 30:**

నేటికి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి 420 డేస్ అయినా, 420 హామీలు అమలు పరచలేదు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందించిన హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డగోలుగా నోటికి వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇగో ఇస్తాం అగో ఇస్తాం అని మాయ మాటలతో ముందుకి నెట్టుకొస్తున్నారు. ఇలా ప్రభుత్వం కాల యాపన చేస్తున్న తీరును తీవ్ర వ్యతిరేకంగా ప్రతీ గ్రామంలో ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తప్పక ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు రవీందర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జనగాం శరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ రజిత చేరాలు, మాజీ ఉప సర్పంచ్ భగవాన్ రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు హేమంత్, సీనియర్ నాయకులు జనార్ధన్, సాగర్, ఐలయ్య, లక్ష్మయ్య, దామోదర్, శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు అనిల్, సురేష్, వెంకటేష్, గ్రామ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**జయభేరి, దేవరకొండ :**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం జరుపబడును. ఉదయం శ్రీ వాసవి మాతకు అభిషేకం. 102 మహిళలచే సామూహిక లలిత సహస్రనామ కుంకుమార్చన. అగ్నిగుండ ప్రవేశ యజ్ఞం నిర్వహించబడును. శ్రీ నరహరి మణికంఠ ఆధ్యాత్మిక పురస్కర గ్రహీత, కళా రత్న అవార్డు గ్రహీత వాసవి మాత దివ్య చరిత్ర ప్రవచనం నిర్వహించబడును అని ఆలే కమిటీ అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు తెలియజేసినారు.

# హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది
- వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.
- గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు,
- పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు.
- ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు.
- మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము.
- 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు.
- గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు.
- మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, మహాత్మా గాంధీకి వినత పత్రం అందించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్




**జయభేరి, దేవరకొండ :**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది అని మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం మహాత్మా గాంధీకి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో,గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అని వారు గుర్తు చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు అని వారు అన్నారు.2021 లోనే మా KCR ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారు అని తెలిపారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు. గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు, పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు.మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగింది అని గుర్తుచేశారు. కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇవ్వడం జరిగింది. మా KCR ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది అని గుర్తు చేశారు. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదు అని వారు తెలిపారు. కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని తెలిపారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారు.. గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారు అని తెలిపారు. అశోక్ నగర్ లో తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు. ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు అని అన్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము వారు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికి జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదు అని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు, మోసపోయిన ప్రజల తరుపున మా బిఆర్ఎస్ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశావు. మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా Lock Down, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ 28,275 కోట్ల రుణమాఫీ చేసిండు అని గుర్తు చేశారు. రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నావు. రైతు కూలీలకు 12 వేలు అన్నది భూటకం అని వారు తెలిపారు. అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి. 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు అని వారు అన్నారు. రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత మా కెసిఆర్ ప్రభుత్వానిది అని అన్నారు. మీ అబద్ధపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని తెలిపారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు. గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు అని వారు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ... చేనేతలకు ఉపాధి కల్పించి వారికీ ఆర్థిక సహాయం అందించేవారు, ఇప్పుడు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు లేవు, చేనేతలకు ఉపాధి కూడా లేదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో 30 మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు అని వారు అన్నారు. గ్రామ సభల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు అని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి




**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**

గజ్వేల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో శాంతి సేన సహకారంతో డ్రగ్స్ మరియు రహదారి ప్రమాదాలపై అవగాహన సదస్సు జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ కొంచమే రుచి చూద్దాము అని డ్రగ్స్ తీసుకుంటే అది శరీరంలో ఉన్న భాగాలు అన్నిటిని కూడా కోతకోస్తుంది అన్నారు అంతే కాకుండా స్నేహితులలో చాలామంది డ్రగ్స్ ని ప్రోత్సహించే వాళ్లే ఉంటారు కాబట్టి స్నేహం చేసేటప్పుడు కూడా మీ మిత్రులు ఎలాంటివారో గమనించి స్నేహం చేయాలి అని తెలియజేశారు ఎంత తక్కువ దూరమైనా ఊరిలోనే బండి నడిపిస్తున్న హెల్మెట్ అనేది తప్పనిసరిగా ధరించాలి అని ముగ్గురు కూర్చుని వాహనాన్ని నడపకూడదని వాహనం నడిపేవారు కావచ్చు వెనక కూర్చున్న వారు కావచ్చు ఫోన్ మాట్లాడకూడదని తెలియజేశారు డ్రంక్ అండ్ డ్రైవ్ ఇప్పుడు ఎలాంటి ఏజ్ తో నిమిత్తం లేదని డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ప్రతి ఒక్కరికి జైలు శిక్ష పడుతుంది అని హెచ్చరించారు. ఎన్ వై కే అధికారి కిరణ్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర ద్వారా ప్రభుత్వ పథకాలపై అనేక అవగాహన కార్యక్రమాలను యువతకు తెలియజేస్తున్నామని ఇట్టి అవకాశాలను యువత వినియోగించుకొని మంచి భవిష్యత్తుని ఎంచుకోగలరని తెలియజేశారు శాంతి సేన అధ్యక్షులు మరియు రోటరీ క్లబ్ చైర్మన్ చంటి మాట్లాడుతూ డిగ్రీ చదువుకునే విద్యార్థులు భవిష్యత్తుపై శ్రద్ధ కలిగి ఉండాలి మన తల్లిదండ్రులు పేదవాళ్లే కావచ్చు ఏమో కానీ మనం పేదవాళ్లు కాకుండా ఉండటానికి ఒకే ఒక ఆయుధం విద్య అని ఆ విద్యను నేర్చుకోవడానికి గవర్నమెంట్ మనకి ఎంత చక్కని కాలేజీని కట్టి ఇచ్చారని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి మీరు ధనవంతులు కావాలి అని తెలియజేశారు. కాలేజీ ప్రిన్సిపల్ అర్జున్ మాట్లాడుతూ కాలేజీలో పొగ తాగటం గానీ మద్యం సేవించడం కానీ జరిగితే మాకు తెలిసిన వెంటనే వారికి టీసీ ఇచ్చి వారి సర్టిఫికెట్స్ పై రిమార్క్ రాసి పంపిస్తామని తెలియజేశారు డ్రగ్స్ పై చూపించిన ప్రొజెక్టర్ షో పలువురు విద్యార్థులను ఆకర్షించింది ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశబోయిన నర్సింలు, యూత్ అవార్డు గ్రహీత, రాజు, అధ్యాపకురాలు భవాని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలకు పటిష్టమైన బందోబస్తు

- గుడి ఆవరణాన్ని పరిశీలిస్తున్న ఏసిపి పురుషోత్తం రెడ్డి



**జయభేరి, గజ్వేల్, జనవరి 30 :**

వసంత పంచమి సందర్భంగా గురువారం వర్గల్ సరస్వతి మాత టెంపుల్ ను మరియు టెంపుల్ ఆవరణంలో ఉన్న ఇతర టెంపుల్ లను గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ దర్శనం సాధారణ దర్శనం పార్కింగ్ ప్రదేశాలు, అక్షరాభ్యాసం చేసే రూములను పరిశీలించారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన వసంత పంచమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే భక్తులు కూడా పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలను పార్కు చేసుకోవాలని సూచించారు. మరియు టెంపుల్ చుట్టూ ఆవరణలో 360` డిగ్రీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే భక్తులు పోలీసుల సూచనలు సలహాలు పాటించి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని వెళ్లాలని సూచించారు.

## మా గోడు వినండి

**జయభేరి, హైదరాబాద్, జనవరి 30**

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన మరుగుజ్జు దంపతులు ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఈ జంట.. తమ బాధలను వెల్లబోసుకున్నారు. ఫుట్ పాత్ పై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుని జీవనం సాగించే ఈ దంపతులు.. తమకు ఉండడానికి ఇల్లు లేదని, రేషన్ కార్డ్ కూడా లేదని వాపోయారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. ఇద్దరు పిల్లలతో వచ్చిన ఈ మరుగుజ్జు దంపతులు అనేక బాధలు పడుతూ నగరంలో కాలం వెల్లబోస్తున్నారు. ఇంటి అద్దె కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. సర్కారు ఆఫీసుల చుట్టూ తిరిగి, తిరిగి అలసిపోయిన ఈ మరుగుజ్జు దంపతులు.. ఇప్పుడు మంత్రులతో ముఖాముఖి తలుపు తట్టారు.మలక్ పేట నుంచి ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన మరుగుజ్జు దంపతులు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిశారు. ఉండడానికి ఇల్లు లేదని, రేషన్ కార్డ్ లేదని ఆయనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఈ జంట.. ఫుట్ పాత్ పై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్నామని చెప్పారు. అంతకుముందు ప్రజాపాలనలోనూ రేషన్ కార్డ్, ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నా.. తమకు మంజూరు కాలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పట్నుంచి తాము ఆఫీసులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నామన్నారు. వారి ఇద్దరు పిల్లలు సైతం అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారంలో రోజూ కేవలం రూ.200 మాత్రమే వస్తాయని, నెలకు ఇంటి అద్దె రూ. 8వేలు కడుతున్నామన్నారు. తమ పరిస్థితిని చూసి ప్రభుత్వమే తమకు సహాయమందించాలని, ఆదుకోవాలని కోరారు.ప్రజల సమస్యలతో పాటు పార్టీ కేడర్ ఇబ్బందులను నేరుగా తెలుసుకుని వాటిని అప్పటికప్పుడు పరిష్కారించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన కార్యక్రమమే మంత్రులతో ముఖాముఖి. పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన కేవలం వారం రోజుల్లోనే అంటే గతేడాది సెప్టెంబర్ చివరి వారంలో ఈ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. అందరికీ అందుబాటులో ఉండేలా వారంలో 2 సార్లు అంటే బుధ, శుక్రవారాల్లో గాంధీ భవన్ లో ఈ కార్యక్రమం నిర్వహించాలని పీసీసీ చీఫ్ నిర్ణయించారు. అలా ఒక్కో రోజు ఒక్కో మంత్రి పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. సీఎం కూడా నెలలో 2సార్లు హాజరు కావాలని కోరారు. అలా ఈ కార్యక్రమం 3 వారాల పాటు సజావుగా సాగింది. మొదట్లో దరఖాస్తులను నేరుగా మంత్రులే తీసుకుని అప్పటికప్పుడు పరిష్కరించగా, మరికొన్ని మాత్రం అధికారులకు సిఫార్సు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత వారంలో 2 సార్లకు బదులు 15 రోజులకు 2 సార్లు నిర్వహించడం మొదలుపెట్టారు. ఇలా 3 నెలల పాటు సాగింది. ఈ కార్యక్రమాన్ని చివరిసారిగా డిసెంబర్ 5, 2024లో నిర్వహించగా.. ఇందులో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖాముఖిలో పాల్గొన్నారు. అప్పట్నుంచి నెలన్నర తర్వాత మళ్లీ జనవరి 29న మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం గమనార్హం.




# సల్మాన్‌తో రెండో చిత్రం

అగ్ర కథానాయిక రష్మిక మందన్నకు చేతినిండా సినిమాలున్నాయి. ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ భాషల్లో మొత్తం ఐదు సినిమాల్లో నటిస్తున్నదీ భామ. అయితే అవన్నీ తుదిదశ చిత్రీకరణకు చేరుకోవడంతో కొత్త సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నది. తాజాగా రష్మిక మందన్న హిందీలో మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగం కానుంది. సల్మాన్‌ఖాన్‌తో ఇప్పటికే 'సికందర్' చిత్రంలో నటిస్తున్న రష్మిక..ఆయనతో మరో సినిమాకు ఓకే చెప్పింది. వివరాల్లోకి వెళితే.. షారుఖ్‌ఖాన్ 'జవాన్'తో హిందీలో బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్నారు తమిళ దర్శకుడు అట్లీ. ఈ విజయంతో బాలీవుడ్ అగ్ర హీరోలు ఆయనతో సినిమాలు చేయడానికి ఉత్సాహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సల్మాన్‌ఖాన్‌తో అట్లీ ఓ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇందులో రష్మిక మందన్న కథానాయికగా ఖరారైందని ముంబయి మీడియాలో వార్తలొస్తున్నాయి. సల్మాన్‌ఖాన్‌తో దేశం గర్వించబోయే సినిమా తీయబోతున్నానని ఇటీవల దర్శకుడు అట్లీ ఓ ఇంటర్వ్యూలో చెప్పడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే హైప్ క్రియేట్ అయింది. ఇక సల్మాన్‌ఖాన్, రష్మిక మందన్న జంటగా మురుగదాస్ దర్శకత్వంలో రూపొందుతున్న 'సికందర్' మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.







# కలిసిరాని అదృష్టం..

సినిమా పరిశ్రమలోకి అనుకోకుండా ఎంట్రీ ఇచ్చింది. కట్ చేస్తే తక్కువ సమయంలోనే క్రేజ్ సొంతం చేసుకుంది. తనే హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి. 2017లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస హిట్స్ అందుకుంది. ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ అయ్యాక సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో మోడలింగ్ రంగంలోకి ప్రవేశించింది. 2017లో నందలవర నాడు నాడ్ ఒరు ఆవాలా సినిమాతో తన సినీ కెరీర్‌ని ప్రారంభించింది. అదే ఏడాది మాయనది సినిమాతో నటిగా ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాకు ఆమె ఫిల్మ్‌ఫేర్, సైమా, క్రిటిక్స్ అవార్డులను సొంతం చేసుకుంది. గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ సినిమాలో నటించింది. ఐశ్వర్య నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రాలేదు. ఈ అమ్మడు సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది.

# నాని హాయ్ నాన్న సినిమాపై కాపీ ఆరోపణలు..

నానికెరీర్‌లో వన్ ఆఫ్ ది ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచింది హాయ్ నాన్న. శౌర్యువ్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. 2023 డిసెంబర్ 7న విడుదలైన ఈ మూవీ పలు విభాగాల్లో అవార్డులు కూడా అందుకుంది. అయితే తాజాగా హాయ్ నాన్న కాపీ రైట్ చిక్కుల్లో పడింది. అవనే శ్రీమన్నారాయణ, కిర్రిక్ పార్టీ లాంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించిన కన్నడ నిర్మాత పుష్కర మల్లిఖార్జునయ్య హాయ్ నాన్న మూవీపై కాపీ ఆరోపణలు చేశారు. హాయ్ నాన్న సినిమా తాను తెరకెక్కించిన 2020 కోవిడ్ టైంలో విడుదలైన కన్నడ చిత్రం భీమసేన నల మహారాజకు కాపీ అని ఆరోపించారు. హాయ్ నాన్న మేకర్స్ అధికారికంగా రీమేక్ రైట్స్‌కు సంబంధించి ఎలాంటి అనుమతి లేకుండా సినిమా తెలుగులో రీమేక్ చేశారని పేర్కొన్నారు. మరి కన్నడ నిర్మాత ఆరోపణల నేపథ్యంలో నాని అండ్ శౌర్యువ్ టీం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కన్నడ చిత్రంలో హీరో తన లవ్ స్టోరీని చెప్పేందుకు హీరోయిన్‌ను రిసార్ట్‌కు పిలుస్తాడు. కథలో ఓ చిన్నారి కూడా ఉంటుంది. కొంచెం ఇదే తరహా లైన్ హాయ్ నాన్నలో కూడా కనిపించగా.. ఇందులో సన్నివేశాలను కొంచెం డిఫరెంట్ సెటప్‌లో చూపించినట్టు గమనించవచ్చు. అయితే ఈ వ్యవహారాన్ని కాపీగా ఆరోపించడంపై నెటిజన్లు, మూవీ లవర్స్ పలు రకాలుగా స్పందిస్తున్నారు.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com